ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 30.09.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. అంటు వ్యాధుల రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ ఆదేశించారు.
2. BRS పార్టీ "బాకాయి కార్డ్" ప్రచారం హస్యాస్పదమని, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు - బకాయిలా అని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.
3. మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని నూతన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.
4. రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

--------------------------

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ**

అంటువ్యాధుల రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని ఆరోగ్య శాఖ అధికారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణపై హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణ పై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రదర్శనను మంత్రి పరిశీలించారు. సీజనల్ వ్యాధులు పూర్తి నియంత్రణలో ఉన్నాయని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే సీజనల్ వ్యాధుల కేసులు తగ్గుముఖం పట్టాయని డైరెక్టర్ అఫ్ హెల్త్ డా. రవీందర్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజారోగ్య శాఖ సీజనల్ వ్యాధుల నిర్మూలనలో ముందస్తు నివారణ

చర్యలు చేపట్టడం వల్ల కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టాయని ఆరోగ్య శాఖ అధికారులు మంత్రికి వెల్లడించారు.

**PN**

----------------------

**అంబేడ్కర్ వర్సిటీ - గవర్నర్**

అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో వివిధ కోర్సులు పూర్తి చేసిన 60వేల మందికి పైగా అభ్యర్థులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పట్టాలను ప్రదానం చేశారు. వారిలో ఏడుగురు ట్రాన్స్ జెండర్లు, పలువురు ఖైదీలు కూడా ఉన్నారు. వీరిలో 86 మంది బంగారు పతకాలు సాధించగా.. 55 మంది పీహెచ్ డీలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవం అంటే ఉత్సవమే కాదు స్ఫూర్తితో కష్టపడి విజయం సాధించడం అని అన్నారు. అంబేడ్కర్ విశ్వ విద్యాలయం సమాజంలో అన్ని స్థాయిల వారికి విద్యను అందిస్తుందని అన్నారు.

**BYTE GOVERNOR**

**PN**

----------------------

**TPCC**

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని TPCC అధ్యక్షుడు, MLC మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. BRS, BJP లు తమ పార్టీపై దుష్ప్రచారానికి కుట్ర పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్, నాంపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. BRS BJP రెండూ కలిసి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. BRS "బాకాయి కార్డ్" (డెట్ కార్డ్) ప్రచారాన్ని ఆయన ఎద్దేవ చేశారు. రుణమాఫీలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, రైతు హామీలు వంటి కీలక ఎన్నికల హామీలను నెరవేర్చడాన్ని చట్టబద్ధంగా "అప్పులు"గా పేర్కొనవచ్చా అని ప్రశ్నించారు.

**PN**

------------------------

**బతుకమ్మ వేడుకలకు ట్యాంక్ బండ్ ముస్తాబు**

బతుకమ్మ వేడుకల కోసం హైదరాబాద్ ట్యాంక్ బండ్ ముస్తాబైంది. సద్దుల బతుకమ్మ కోసం అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది మహిళలు అక్కడకు చేరుకుని బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ వేడుకలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రజా ప్రతినిధులు, కార్పోరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సాయంత్రం ట్యాంక్ బండ్‌పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, హుస్సేన్ సాగర్ లో తేలియాడే బతుకమ్మలు, సెక్రటేరియట్ పై 3డీ మ్యాప్ లేజర్ షో ను నిర్వహిస్తున్నారు. అమర జ్యోతి స్థూపం నుంచి ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వరకు 700 బతుకమ్మలతో ర్యాలీ నిర్వహిస్తున్నారు.

**PN**

----------------------

**ICAR**

దేశంలో చెరకు సాగుకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడానికి భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్)లో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ సుస్థిర చెరకు ఆర్థిక వ్యవస్థపై జరిగిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. రైతులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ భాగస్వాముల నుండి సూచనలు తీసుకున్న తర్వాత ఈ బృందం - చెరకు విధానం, పరిశోధన దిశలను రూపొందిస్తుందని కూడా ఆయన చెప్పారు.

**NSD**

--------------------

**క్షయ వ్యాధి జాగ్రత్తలు**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీబి జోగులాంబ గద్వాల జిల్లా కార్యక్రమ అధికారి సాదిక్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని కెటీదొడ్డి మండలం, చింతలకుంట గ్రామంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి మాట్లాడారు.

**పిటిసి - జోగులాంబ గద్వాల**

-------------------

**SAJJANAR**

నగరంలో మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలు ఉక్కు పాదంతో అణచివేస్తామని నూతనంగా నియమితులైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రతిజ్ఞ చేశారు. ఈరోజు బాధ్యతలు స్వీకరించిన తర్వాత సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇప్పుడు మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కొంటుందని, మాదకద్రవ్యాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే మాదకద్రవ్యాల సంబంధిత కేసుల్లో నిందితుల ప్రత్యేక డేటాబేస్ తయారు చేసి, ఈగిల్ టీమ్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. సైబర్ నేరాలు, ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న ముప్పును కమిషనర్ ప్రస్తావించారు. కల్తీ ఆహారాన్ని అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్, మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**DESK**

-------------------

**TGSRTC**

సీనియర్ IPS అధికారి Y నాగిరెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో తెలంగాణ విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవలకు డైరెక్టర్ జనరల్‌గా నాయకత్వం వహించారు.

**PN**

-------------------

**FAREWELL**

మరోవైపు పదవీ విరమణ చేస్తున్న తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ కు ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు బలగాలు ఆయనకు గౌరవ వందనం సమర్పించాయి. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ... తన పదవీకాలంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై కఠినమైన చర్యలు తీసుకున్నామని, పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు.

**MIDDAY**

--------------------

**POSHAN MAAH**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెల రోజుల పాటు జరిగే పోషణ్ మహ్ కార్యక్రమంలో పిల్లలు, బాలింతలు గర్భిణీలకు పోషకాహార లోపంపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లాలోని చందుర్తి మండలం సనుగులలోని అగన్‌వాడీ టీచర్ ఆయేషా నస్రీన్ ఆకాశవాణి ప్రతినిదికి తెలిపారు.

**S/B ఆయేషా నస్రీన్**

**PTC/RS**

---------------------

**WEATHER**

రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం తెలంగాణలోని కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఆ శాఖ తెలిపింది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

---------------------

**సింగూర్ కు భారీ వరద**

సింగూరు పరివాహక ప్రాంతమైన మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో సింగూర్ కు 1లక్ష6 వేల 797 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. అదే పరిమాణంలో నీటి ప్రవాహాన్ని రిజర్వాయర్ 11 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు.

**PTC - SANGAREDDY**

-------------------------

**WOMEN WORLD CUP**

గౌహతిలో జరుగుతున్న ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ క్రికెట్ 2025 తొలి మ్యాచ్‌లో శ్రీలంకతో ఆడుతున్న భారత మహిళా క్రికెట్ జట్టు 25 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 120

పరుగులు చేసింది. శ్రీలంక టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. వర్షం కారణంగా మ్యాచ్ ని 48 ఓవర్లకు కుదించారు.

**NSD**

------------------------

**స్వర్ణగిరి పుణ్యక్షేత్రం**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత రమణీయంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల ఎనిమిదో రోజులో భాగంగా శ్రీ పద్మావతి అమ్మవారికి పాలు, పెరుగుతో అభిషేకం నిర్వహించారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

----------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 30th SEP, 2025**
**SDP:HR (Released at 16:20) PAGE NO: 01**

**<u>VOTER'S LIST:</u>** The Telangana Chief Electoral Officer (CEO) Sudharshan Reddy today announced the final electoral rolls for the upcoming Jubilee Hills Assembly byelection, putting the total number of voters at 3,99,000. As per the rolls, revised with reference to July 1, the constituency has over 2 lakh male voters, over 1.91 lakh women voters, and 25 third-gender voters. The electorate includes 6,106 first-time voters in the 18–19 age group, 2,613 senior citizens above 80 years, and 1,891 persons with disabilities. MIDDAY 7

**<u>SAJJANAR:</u>** Newly appointed Hyderabad Commissioner of Police VC Sajjanar vowed to tackle drugs, cyber frauds, and traffic issues in the city with a tough hand. Speaking to the media after assuming charge today, Sajjanar said that Hyderabad is now facing a major threat from drugs and strict action will be taken against drug suppliers, coordinate with police in other States, and if required. A special database of accused in drug-related cases will be prepared, and the Eagle

Team will be further strengthened," he said. The Commissioner also highlighted the rising menace of cyber crimes, particularly targeting the elderly. He also said a special task force and market intelligence system will also be set up to tackle adulterated food. DESK 10

**TPCC:** Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud today asserted Congress party's unwavering commitment to Backward Class (BC) reservations. He accused the BRS and BJP of conspiring to launch a "vicious campaign" against the party. Speaking at a media conference at party headquarters in Gandhi Bhavan at Nampally in Hyderabad, he blamed both the BRS and BJP for jointly attempting to mislead the public. He ridiculed the BRS "Bakai Card" (Debt Card) campaign and questioned whether fulfilling key poll promises—including loan waivers, free electricity up to 200 units, subsidised gas cylinders, and farmer assurances (Rythu Bharosa)—could be legitimately termed as "debts." PN 9

**TGSRTC:** Senior IPS Officer, Y Nagireddy has assumed charge of Vice Chairman and Managing Director of Telangana State Road Transport Corporation (TGSRTC). He previously headed the Telangana Disaster Response Fire Services as its Director General. He replaces VC Sajjanar, who has been appointed as the Hyderabad City police commissioner. PN 5



**HAJ:** The Haj Committee of India has released of the first waiting list of applicant for Haj 2026, including 1,928 from Telangana. The selected applicants must deposit `1,52,300 by October 11. The sum includes the advance Haj amount, miscellaneous dues and non refundable processing fee. Pilgrims were advised to upload or submit necessary documents, medical screening and fitness certificate at the Stae Haj Committee in Nampally by October 18. Telangana Haj committee

Chairman, Syed Gulam Afzal Biabani has asked applicants to make payments before the deadline and submit the documents. PN 8

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda and Suryapet districts of the State tomorrow. The Meteorological Centre said today in its daily weather report sais heavy rain is likely to occur at isolated places over Telangana on Thursday. Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in all districts of Telangana during the next five days. Southwest monsoon has been weak over the State, the report added. PN 7

**WOMEN WORLD CUP:** Indian women cricket team has scored __43__ runs for 1 in 10 overs in the first match of ICC women's ODI World Cup 2025 in Guwahati. Sri Lanka won the toss and decided to bowl first. Pratika Rawal and Harleen Deol were on the crease when the rain stopped the match. Indian team led by Harmanpreet Kaur is looking to end a 47-year wait of Indian women's cricket team for their maiden ICC title. The 2025 Women's World Cup is the 13th edition of the 50-over cricket tournament featuring 8 teams - India, Sri Lanka, Australia, England, New Zealand, South Africa, Bangladesh and Pakistan. NSD 8

**SPORTS AWARDS:** Union Ministry of Youth Affairs and Sports has invited applications for Sports Awards for the year 2025. The notifications for these awards have been uploaded on ministry's official website. Eligible sportspersons, coaches, and entities can submit their applications through the official online portal at www.dbtyas-sports.gov.in by 28th of next month.NSD 5

**FLYOVER:** The Greater Hyderabad Municipal Corporation (GHMC) has renamed Telugu Thalli flyover near Tank Bund as the Telangana Thalli flyover. A new board with rename was installed on the structure. It may be recalled the State announced renaming of the flyover recently. MIDDAY 4

**VP-DURGA PUJA:**Vice President C. P. Radhakrishnan extended his greetings to everyone on the occasion of Durga Puja. In a social media post , Radhakrishnan said that this festival symbolises the victory of good over evil. He further stated that it reminds everyone to take a pledge to fight against the evils that exist in society to achieve the goal of a financially strong, socially inclusive, and morally empowered India. NSD 6

**DAY:** Union Ministry of Social Justice and Empowerment will celebrate the International Day of Older Persons 2025 in New Delhi tomorrow. The Ministry in a statement said that the programme will highlight the governments' commitment to create a dignified and enabling ecosystem for senior citizens emphasizing on the theme of Ageing with Dignity. It will promote the holistic development of senior citizens through collaboration, innovation, and senior citizens-centric welfare programmes. NSD 6

**FAREWELL:** A grand farewell was organized for outgoing Telangana DGP Jitender at the Telangana Police Academy in Hyderabad today. He was given a ceremonial guard of honor by the police force. Speaking on the occasion, Jitender said that strict measures had been taken against cybercrime and narcotics during his tenure, and vacant posts in the police department were filled. He stressed that the police had worked with a humanitarian approach to resolve issues and stood by victims at all times. DGP Jitender said, in the last 15 months, the police ensured peace and security across the State. He said department launched several initiatives to reduce crime rates and brought recognition to Telangana Police at the national level. He highlighted that according to the India Justice Report, Telangana police ranks first in the country. MIDDAY 11

**ICAR:** Union Minister for Agriculture and Rural Development, Shivraj Singh Chouhan announced that a special team will be formed within the Indian Council of Agricultural Research (ICAR) to address challenges related to sugarcane

cultivation in the country. The minister was virtually addressing National Consultation on the Sustainable Sugarcane Economy in New Delhi today . He also highlighted that this team will formulate sugarcane policy and research directions after taking suggestions from farmers, scientists, and industry stakeholders. NSD 7



**<u>HEADLINES</u>**

1. Congress party ridicules BRS party Bakai Card campaign asks whether loan waiver, Rythu Bharosa, free electricity schemes are debts.
2. The Haj Committee of India has released of the first waiting list of applicant for Haj 2026, including 1,928 from Telangana.
3. Hyderabad city police Chief VC Sajjanar vows to tackle drugs, cyber frauds, and traffic issues with a tough hand.
4. Union Ministry of Social Justice and Empowerment will celebrate the International Day of Older Persons 2025 in New Delhi tomorrow.

**<u>ORDER</u>**

TPCC – HAJ – ICAR – VOTER'S LIST - FLYOVER – POSHAN MAAH -

**<u>BREAK</u>**

FAREWELL – SAJJANAR – TGSRTC –DAY – WEATHER – WOMEN WORLD CUP – SPORTS AWARDS – OTHER ITEMS IF ANY..

**<u>POSHAN MAAH</u>**: **Poshan Maah** is being observed from September 17 to October 16 in the Rajanna Sircilla district to create awareness and prevent malnutrition among children, nursing mothers, and pregnant women. Speaking to All India Radio, Ayesha Nasreen an Aganwadi teacher in Sanugula of Chandurthi mandal said program is being held to spread messages to the public on the importance of a balanced diet, and how to prevent nutritional deficiencies, anemia, and obesity. (SB) PTC/RS

**RECORDS:** Hyderabad topped the list of forgery, cheating and fraud cases in 2023 compared to 16 major cities in the country, according to the National Crime Records Bureau (NCRB) released yesterday. As many as 4,090 cases related to cheating and Forgery, and under IT Act were booked against the accused with as many as 4,203 victims. PN 5